## బీఆర్ఎస్ సన్నాహక సమావేశాలు విజయవంతం చేయాలి

• మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

చండూరు, ఫిబ్రవరి 8:ఈ నెల 13న నల్లగొండ జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ నేపథ్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా సన్నాహక సమావేశాలు నిర్వహిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో వెల్లడించారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు సంస్థాన్ నారాయణపురం మండలం పుట్టపాక ఫంక్షన్ హాల్‌లో, మధ్యాహ్నం 12గంటలకు చండూరులోని భవాని ఫంక్షన్ హాల్‌లో, మధ్యాహ్నం 2గ ంటలకు మర్రిగూడలోని విజయా ఫంక్షన్ హాల్‌లో మండల స్థాయి సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశానికి బహిరంగ సభ ఇన్‌చార్జి శ్రీధర్ హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. మండల స్థాయిలోని ప్రజా ప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు సమావేశానికి తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన కోరారు.

## రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

• జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ మేనేజర్ రమేశ్



కేతేపల్లిలో రోడ్డు భద్రతా మాసోత్సవాల ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, జీఎంఆర్ అధికారులు, సిబ్బంది

కేతేపల్లి, ఫిబ్రవరి 8 : వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ మేనేజర్ రమేశ్ కోరారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఉన్నత పాఠశాల విద్యార్థులు గురువారం నిర్వహించిన ర్యాలీలో ఆయన పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా వాహనదారులకు రోడ్డు భద్రతా నియమాలపై ఆయన అవగాహన కల్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రోడ్డు భద్రతా నిబంధనల మేరకు వాహనాలు నడపాలన్నారు. కార్యక్రమంలో టోల్ మేనేజర్ శివకుమార్, ప్రతినిధులు సతీశ్, రవితేజ, సాయినాథ్, నాగయ్య, ప్రోగ్రామ్ ఎగ్జిక్యూటివ్ నరేశ్, పాఠశాల హెచ్ఎం.నర్సిరెడ్డి, పాల్గొన్నారు.

## 'మిషన్ భగీరథ లైన్‌మన్ సమస్యలు పరిష్కరించండి'


మంత్రి కోమటిరెడ్డికి సమస్యను వివరిస్తున్న మిషన్ భగీరథ లైన్‌మన్లు

మాడ్గులపల్లి, ఫిబ్రవరి 8 : మిషన్ భగీరథలో పనిచేస్తున్న లైన్‌మన్ల సమస్యలను పరిష్కరించాలని మిషన్ భగీరథ ఉద్యోగులు గురువారం హైదరాబాద్‌లో రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని కలిసి తమ సమస్యలను విన్నవించారు. పెండింగ్ వేతనాలను చెల్లించి తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. సమస్యను పరిష్కరించేందుకు తనవంతుగా కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చినట్లు ఉద్యోగులు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో పాల్వాయి రాంబాబు, కొండల్, మధు, రవి, సైదిరెడ్డి పాల్గొన్నారు.

## నందికొండలో రీసెర్చ్ స్కాలర్స్ పర్యటన


బుద్ధవనంలోని మహాస్థూపంలో బుద్ధుడి విగ్రహం వద్ద యూనివర్సిటీ స్కాలర్స్

నందికొండ, ఫిబ్రవరి 8 : ముంబైలోని సోమయ్య విశ్వవిద్యాలయానికి చెందిన రీసెర్చ్ స్కాలర్స్ బౌద్ధ చారిత్రక ప్రాంతమైన నందికొండను గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పురాతన బౌద్ధ, జైన, హిందూ శిల్పకళల వారసత్వ సంపద అభివృద్ధిలో భాగంగా పురావస్తు శాఖతో సంయుక్తంగా పరిశోధనలు, తవ్వకాలపై జరిపే పరిశోధనాత్మక ప్రక్రియలో భాగంగా రాష్ట్రంలోని బౌద్ధ క్షేత్రాలను పర్యటిస్తున్నట్లు తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించిన బుద్ధవనం ప్రాజెక్ట్‌లోని బుద్ధచరిత వనం, జాతకపార్కు, మహాస్థూపం, ధ్యానమందిరం, అవకాన బుద్ధ, నాగార్జునకొండ లోని మ్యూజియాన్ని సందర్శించారు. వారితో రాష్ట్ర పురావస్తు శాఖ డిప్యూటీ డైరెక్టర్ నాగరాజు, అసిస్టెంట్ డైరెక్టర్ మల్లునాయక్, రిటైర్డ్ డిప్యూటీ డైరెక్టర్ పద్మనాభచారి, స్థానిక టూరిజం గైడ్ సత్యనారయణ ఉన్నారు.

## విష జ్వరాలతో అప్రమత్తంగా ఉండాలి

• దామరచర్ల వైద్యాధికారి నాగేశ్వర్‌రావు


వైద్యసిబ్బంది సమావేశంలో మాట్లాడుతున్న వైద్యాధికారి

దామరచర్ల, ఫిబ్రవరి 8 : తండాల్లో ప్రబలుతున్న విష జ్వరాలపై ప్రజలను అప్రమత్తం చేయాలని మండల వైద్యాధికారి నాగేశ్వర్‌రావు అన్నారు. మండలంలోని పీహెచ్‌సీలో ఆశ, అంగన్ వాడీ కార్యకర్తలతో ఏ ర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గ్రామాలు, తండాల్లో పారిశుధ్యంపై అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా డ్రైనేజీలు, మురుగు గుంతలను తొలగించాలని, వారానికి ఒక రోజు డ్రై డేగా పాటించాలని సూచించారు. వాటర్ ట్యాంకులను క్లోరినేషన్ చేయాలన్నారు. ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి జ్వరాలు వచ్చిన వారికి వైద్య సేవలు అందించాలన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

CHANGE OF NAME
I, MOHAMMED ANIF, S/o. MOHAMMED ASHAM ALI, R/o. H.No. 1-3-433/2, Banjarahills, Bhongir have change my name to Mohammed Haneef, S/o. Mohammed Hasham Ali for all future purposes.

WANTED
★ త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-319433-All

PLOT FOR SALE
★ సూర్యాపేట హైటెక్ బస్టాండు దగ్గరలో మానస నగర్ పరిధిలో 233.00 Sq.yds గల ప్లాటు అమ్మబడును. నో బ్రోకర్స్, వెంటనే సంప్రదించండి: 7386961090
NTW-323257

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ: 9182777626 | నల్లగొండ: 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777196 | చౌటుప్పల్: 9182777638

# పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

• మిర్యాలగూడ ఆర్డీఓ చెన్నయ్య


వేములపల్లి : పారిశుధ్యపనులు పరిశీలిస్తున్న ఆర్డీఓ చెన్నయ్య

వేములపల్లి, ఫిబ్రవరి 8 : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆర్డీఓ చెన్నయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలో పలు వీధులను పరిశీలించి మాట్లాడారు. మురుగు కాల్వలు, వీధులు శుభ్రంగా ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. రానున్న వేసవి దృష్ట్యా తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట తాసీల్దార్ శ్రీనివాస్‌శర్మ, ఎంపీడీఓ జానయ్య, ఆర్ఐ మహేందర్‌రెడ్డి, బిల్ కలెక్టర్ నరేందర్, సిబ్బంది ఉన్నారు.

త్రిపురారం : పారిశుధ్య వారోత్సవాల్లో భాగంగా గురువారం త్రిపురారం గ్రామపంచాయతీలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ అలివేలు మంగమ్మ మురుగు కాల్వలను, పూడికతీత పనులను పరిశీలించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కోడిరెక్క రాజేంద్రకుమార్, బొలిశెట్టి ఆదినారాయణ, నగిరి వెంకన్న పాల్గొన్నారు.


మాడ్గులపల్లి : పాములపహాడ్‌లో అవగాహన కల్పిస్తున్న పీఆర్ఏఈ నరేశ్

మాడ్గులపల్లి : మండలంలోని పాములపహాడ్‌లో పీఆర్ఏఈ నరేశ్ పారిశుధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పారిశుధ్య వారోత్సవాల్లో భాగంగా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. గ్రామస్తులు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సైదులు, పాల్గొన్నారు.

### ప్రతి వీధి పారిశుధ్యంతో మెరవాలి

మిర్యాలగూడ రూరల్ : గ్రామం ప్రతి వీధి పారిశుధ్యంతో మెరిసేలా పని చేయాలని ఎంపీడీఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి అన్నారు. యాద్గార్‌పల్లి, కాల్వపల్లి గ్రామాల్లో గురువారం ఆమె పర్యటించి పారిశుధ్యాన్ని పరిశీలించారు. కాల్వల్లో మురుగు నీరు నిల్వ లేకుండా, చెత్త పేరుకు పోకుండా చూడాలని అన్నారు. పంచాయతీ కార్యదర్శులు గాయత్రి రెడ్డి, విజయ్, పాల్గొన్నారు.


ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఆహ్వానం అందిస్తున్న ఎమ్మెల్యేలు

## సేవాలాల్ జయంతికి రావాలని సీఎంకు ఆహ్వానం

చందంపేట(దేవరకొండ), ఫిబ్రవరి 8 : హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో ఈ నెల 15న జరిగే సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలకు హాజరుకావాలని కోరుతూ గిరిజన ఎమ్మెల్యేలు గురువారం అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డికి ఆహ్వానపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జయంతి ఉత్సవాలకు రూ.29 కోట్లు విడుదల చేయాలని, ఆ రోజున సెలవు దినంగా ప్రకటించాలని కోరారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్, మహబూబాబాద్, వైరా ఎమ్మెల్యేలు మురళీనాయక్, రాందాస్‌నాయక్, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఉన్నారు.

## మునుగోడులో ప్రభుత్వ భూముల పరిశీలన


మునుగోడు: ప్రభుత్వ భూమి వివరాలు తెలుసుకుంటున్న ఆర్డీఓ దామోదర్‌రావు

మునుగోడు,ఫిబ్రవరి 8 : మండల కేంద్రంలోని ప్రభుత్వ భూములను చండూరు ఆర్డీఓ కె.దామోదర్‌రావు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ భూములను పరిరక్షించాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులదే అన్నారు. మండల కేంద్రంలో ఏఏ సర్వే నంబర్లలో ప్రభుత్వం భూమి ఉన్నది వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. పూర్తి వివరాలతో నివేదికను తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట తాసీల్దార్ నరేందర్, డీటీ నేలపట్ల నరేశ్ పాల్గొన్నారు.

## కేరళ పై కేంద్రం నిరంకుశ ధోరణి మానుకోవాలి

• సీఐటీయూ జాతీయ కౌన్సిల్ సభ్యుడు తుమ్మల వీరారెడ్డి

రామగిరి, ఫిబ్రవరి 8: కేరళ ప్రభుత్వంపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిరంకుశ ధోరణి అవలంబిస్తున్నదని, దీన్ని మానుకోవాలని సీఐటీయూ జాతీయ కౌన్సిల్ సభ్యుడు తుమ్మల వీరారెడ్డి హెచ్చరించారు. రాష్ట్రాల హక్కులపై దాడులకు వ్యతిరేకంగా సీఐటీయూ కేంద్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా కేంద్రంలో నెహ్రూగంజ్ నుంచి తులసీ నగర్, పెద్ద గడియారం, మైసయ్య సర్కిల్, ప్రకాశం బజార్, ఎగ్బాల్ మినార్, అంబేద్కర్ విగ్రహం వరకు సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేరళలో విపత్తులు, కష్టకాలంలో కూడా సహాయం చేయకుండా కేంద్రం మొండి చేయి చూపిందన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మీనారాయణ, జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ సలీం, దండెంపల్లి సత్తయ్య, పాల్గొన్నారు.

### హాలియా మున్సిపల్ చైర్‌పర్సన్‌ను అనర్హురాలిగా ప్రకటించాలని వినతి

హాలియా, ఫిబ్రవరి 8 : హాలియా మున్సిపల్ చైర్‌పర్సన్‌ను అనర్హురాలిగా ప్రకటించాలని కోరుతూ కాంగ్రెస్ కౌన్సిలర్లు గురువారం అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్‌కు వినతిపత్రం అందజేశారు. మున్సిపల్ సమావేశం నిర్వహించక నాలుగు నెలలైందని, మున్సిపాలిటీలో సమస్యలు ఎక్కడిక్కడ పేరుకపోయయని పేర్కొన్నారు. కార్యక్రమంలో అన్నెపాక శ్రీనివాస్, గౌని సుధారాణి, పిల్లి చంద్రకళ ఆంజనేయులు, ప్రసాద్‌నాయక్, తక్కెళ్లపల్లి ఎల్లమ్మ పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వానివి వివక్షపూరిత చర్యలు

• సీపీఎం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం


కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న సీపీఎం నాయకులు

నిడమనూర్, ఫిబ్రవరి 8 : కేరళ ప్రభుత్వంపై కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వివక్షపూరిత విధానాలకు వ్యతిరేకంగా గురువారం నిడమనూర్‌లో సీపీఎం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి కొండేటి శ్రీను మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాల హక్కులను కాలరాస్తూ కక్షసాధింపు రాజకీయాలకు పాల్పడుతుందని విమర్శించారు. కార్యక్రమంలో నాయకులు కందుకూరి కోటేశ్, కోమండ్ల గురువయ్య, చంద్రశేఖర్, శేఖర్, బాలనారాయణ, మెరుగు రాములు, ఆంజనేయులు, సైదులు, పూర్ణ పాల్గొన్నారు.

## స్వపరిపాలన దినోత్సవం


దామెరభీమనపల్లి ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులతో విద్యార్థులు

మర్రిగూడ, ఫిబ్రవరి 8 : మండలంలోని దామెరభీమనపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలను బోధించారు. అధికారులు,ప్రజాప్రతినిధుల పాత్రలను పోషించారు. కార్యక్రమంలో హెచ్ఎం దీవంత్, ఉపాధ్యాయులు అక్బర్,మాస బాలరాజు, వేణు, శ్రీను, జంగయ్య పాల్గొన్నారు.

### కనకదుర్గ ఆలయ కమిటీ ఏర్పాటుకు దరఖాస్తులు

చిట్యాల, ఫిబ్రవరి 8 : చిట్యాలలోని కనకదుర్గ దేవాలయ కమిటీ ఏర్పాటు కోసం దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ ఆదేశానుసారం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆలయ మేనేజర్ అంబటి నాగిరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం ఉన్న కమిటీ రద్దు అయినందున కొత్త కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల వారు గురువారం నుంచి 20 రోజులలోపు నిర్ణీత ఫార్మాట్‌లో తమ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

#### సీతారామచంద్ర స్వామి ఆలయానికి...

తిరుమలగిరి(సాగర్) : మండల కేంద్రంలోని సీతారామచంద్రస్వామి ఆలయం నూతన పాలకవర్గం నియామకం కోసం ఈ నెల 20 వరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ మహేందర్‌కుమార్ తెలిపారు. దరఖాస్తులను హైదరాబాద్‌లోని డిప్యూటీ కమిషనర్ కార్యాలయంలో గానీ, జిల్లా అసిస్టెంట్ కమిషనర్ కార్యాలయంలో గానీ గడువు లోగా అందించాలని సూచించారు.

### సాగర్ ఎడమ కాల్వకు నీటి విడుదల నిలిపివేత

నందికొండ, ఫిబ్రవరి 8 : నాగార్జునసాగర్ ఎడమ కాల్వకు నీటి విడుదలను ఎన్ఎస్పీ అధికారులు గురువారం నిలిపివేశారు. తాగునీటి అవసరాలకు ఎడమ కాల్వకు జనవరి 31న నీటిని వదులగా.. ఫిబ్రవరి 8వరకు 34,809 క్యూసెక్కుల (3 టీఎంసీలు) నీటిని విడుదల చేశామని తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశానుసారం నీటి విడుదల, నిలుపుదల చేపడుతున్నామని ఎన్ఎస్పీ అధికారులు తెలిపారు.

### క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

పెద్దఅడిశర్లపల్లి, ఫిబ్రవరి 8 : మండలంలోని మేడారం లక్ష్మీనరసింహా స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా జిల్లా స్థాయి క్రికెట టోర్నమెంట్‌ను గురువారం కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల గోవర్ధన్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తేరా సత్యనారాయణరెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు యల్లయ్య పాల్గొన్నారు.

### గుర్తు తెలియని వ్యక్తి చికిత్స పొందుతూ మృతి

నీలగిరి, ఫిబ్రవరి 8: నల్లగొండ పట్టణ శివారులో గత నెల 31 రుద్రమదేవి కాలనీ వద్ద రోడ్డుపై నడుచుకుంటు వెళ్తూ ప్రమాదానికి గురైన గుర్తు తెలియని వ్యక్తి చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్లు నల్లగొండ రూరల్ ఎస్ఐ శివకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తుండగా ఆటో డ్రైవర్ అజాగ్రత్తగా నడుపుతూ వచ్చి ఢీ కొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. నల్లగొండ ప్రభుత్వ దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడు నల్లగొండలో భిక్షాటన చేస్తూ ఉండేవాడని స్థానికులు అడిగినప్పుడు తన పేరు రాజు అని గద్వాల్ జిల్లా చెప్పేవాడని తెలిపారు. శరీరంపై రాజా అని హిందీలో పచ్చబొట్టు ఉందని తెలిపారు. వివరాలు తెలిస్తే నల్లగొండ రూరల్ ఎస్ఐ 8712670177 సీఐ 8712670142 స్టేషన్‌కు 8712531330 సమాచారం ఇవ్వాలని కోరారు.

### విద్యార్థులకు పెన్నులు

పెద్దవూర, ఫిబ్రవరి 8 : గురుకుల ప్రవేశ పరీక్ష కోసం ప్రిపేర్ అవుతున్న కృష్ణపట్టెకు చెందిన 100 మంది విద్యార్థులకు నాట్కో ట్రస్ట్, యాదగిరినాయక్ ఆధ్వర్యంలో పుస్తకాలు, పెన్నులు, ప్యాడ్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాట్కో ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్ జీఎల్ఎన్ రావు, పాల్తి శంకర్‌నాయక్, వస్రం, గణేశ్, పాల్గొన్నారు.

### దాచారంలో పశువైద్య శిబిరం

మాడ్గులపల్లి, ఫిబ్రవరి 8 : మండలంలోని దాచారంలో గురువారం పశుగణాభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో పశువులకు గర్భకోశ చికిత్స శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా 48 బర్రెలు, 22 ఆవులకు చూడి నిర్ధారణ పరీక్షలు చేసి ఎదకు రాని పశువుల కోసం రైతులకు మందులు పంపిణీ చేసినట్లు మండల పశు వైద్యాధికారి డాక్టర్ వినయ్‌కుమార్ తెలిపారు. కార్యక్రమంలో వైద్యుడు మేఘ్యానాయక్, సిబ్బంది శ్రీలత, జయమ్మ పాల్గొన్నారు.

## భార్యతో సన్నిహితంగా ఉంటున్నాడనే హత్య

• ఇప్పలగూడెం హత్య కేసు ఛేదించిన పోలీసులు
• ముగ్గురు నిందితులకు రిమాండ్


నల్లగొండలో వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ లక్ష్మీనారాయణ

నీలగిరి, ఫిబ్రవరి 8 : ఈ నెల 3న కేతేపల్లి మండలం ఇప్పలగూడెంలో వంటల సైదులు హత్య కేసును పోలీసులు ఛేదించారు. వ్యవసాయ కూలి పనులకు వచ్చిన సైదులు భార్యతో వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నారని అనుమానంతో అదే గ్రామానికి చెందిన మోదాల శ్రావణ్‌కుమార్ ఆయన బామ్మర్దులు బండారి వెంకటేశ్, బండారి సాయి పథకం ప్రకారం హత్య చేసినట్లు తేలింది. జిల్లా ఎస్పీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ లక్ష్మీనారాయణ వివరాలను వెల్లడించారు. కేతేపల్లి మండలం ఇప్పలగూడేనికి చెందిన మోదాల శ్రవణ్ కుమార్‌కు చెందిన వ్యవసాయ భూమిలో సైదులు కూలి పనులకు వెళ్లేవాడు. ఆ సమయంలో శ్రవణ్ భార్యతో సైదులు చనువుగా ఉండడంతో శ్రవణ్ సైదులును పలుమార్లు హెచ్చరించాడు. అయినా తీరు మరకపోవడంతో శ్రవణ్‌కుమార్ హత్య చేయాలని నిర్ణయించుకున్నాడు. ఇందుకు శ్రవణ్ బామ్మర్దులు కుడకుడ గ్రామానికి చెందిన బండారి వెంకటేశ్వర్లు అలియాస్ వెంకటేశ్, అదే ఇప్పలగూడెంలో నివాసముంటున్న బాబాయి కొడుకు బండారి సాయికుమార్ సాయం తీసుకున్నాడు. ముందుగా నిర్ణయించుకున్న పథకం ప్రకారం మద్యం తాగడం కోసం గ్రామ శివారులో ఉన్న ఐకేపీ సెంటర్ వద్దకు సైదులును వెంకటేశ్, సాయి తీసుకొచ్చారు. అక్కడికి శ్రావణ్‌కుమార్ రావడంతో అందరూ కలిసి మద్యం తాగారు. అనంతరం తన భార్య వెంట ఎందుకు పడుతున్నావని శ్రవణ్ సైదులును అడుగగా ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. ఈక్రమంలో శ్రవణ్ కుమార్ వెంట తెచ్చుకున్న సుత్తెతో వెంకటేశ్ సాయంతో సైదులును బలంగా కొట్టి చంపాడు. ఎవరూ రాకుండా సాయి కాపాలా ఉన్నాడు. నిందితులు ఉపయోగించిన మూడు సెల్‌ఫోన్లు, రెండు మోటార్ సైకిళ్లు, సుత్తెను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేసు ఛేదించిన సీఐ రాఘవరావు, ఎస్ఐ శివతేజ సిబ్బందిని మహేశ్, అజిత్‌రెడ్డిని డీఎస్పీ అభినందించారు. సమావేశంలో శాలిగౌరారం సీఐ రాఘవరావు, కేతేపల్లి ఎస్ఐ శివతేజ సిబ్బంది ఉన్నారు

## పీఏపల్లి పీఏసీఎస్ చైర్మన్‌పై నెగ్గిన అవిశ్వాసం

• నూతన చైర్మన్‌గా మణిపాల్‌రెడ్డి, వైస్ చైర్మన్‌గా సీతారాంనాయక్


చైర్మన్, వైస్ చైర్మన్‌కు నియామకం పత్రం అందజేస్తున్న డీసీఓ కిరణ్‌కుమార్

పెద్దఅడిశర్లపల్లి, ఫిబ్రవరి 8 : పీఏపల్లి పీఏసీఎస్ చైర్మన్ వల్లపురెడ్డి, వైస్ చైర్మన్ శ్రీనయ్యపై పెట్టిన అవిశ్వాసం నెగ్గింది. గత నెల 19న సంఘానికి చెందిన 10 మంది డైరెక్టర్లు.. చైర్మన్, వైస్ చైర్మన్ బోగస్ సంతకాలతో తీర్మానాలు చేసి నిధులు దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపిస్తూ అవిశ్వాసం పెట్టాలని జిల్లా సహకారం అధికారికి విన్నవించారు. దాంతో గురువారం సహకార పరపతి సంఘంలో డీసీఓ కిరణ్‌కుమార్, సీఈఓ వెంకటేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్ నిర్వహించారు. చైర్మన్, వైస్ చైర్మన్లను తొలగించాలని 13 మంది డైరెక్టర్లలో 11 మంది చేతులు లేపడంతో వారిపై అవిశ్వాసం నెగ్గి పదవులు కోల్పోయారు. తిరిగి నూతన చైర్మన్‌గా తేరా మణిపాల్‌రెడ్డి, వైస్ చైర్మన్‌గా సఫావత్ సీతారాంనాయక్ ఎన్నికయ్యారు. వీరికి డీసీఓ నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ మణిపాల్‌రెడ్డి మాట్లాడుతూ పీఏసీఎస్‌ను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. అవిశ్వాసం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా సీఐ ధనుంజయ్, ఎస్ఐలు వీరబాబు, రంజిత్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన వృద్ధురాలు మృతి

మాడ్గులపల్లి, ఫిబ్రవరి 8 : అనారోగ్యంతో వృద్ధ దంపతులు సోమవారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా భర్త అక్కడికక్కడే మృతి చెందగా భార్య పెంటమ్మ(82)చికిత్స పొందుతూ గురువారం మృతి చెందింది. మండలంలోని ఆగామోత్కూర్‌కు చెందిన మల్లెబోయిన లింగయ్య, పెంటమ్మ దంపతులకు ముగ్గురు కుమారులు, కూతురు ఉన్నారు. వీరిలో ఒక కుమారుడు చనిపోయాడు. కొన్ని నెలలుగా లింగయ్య, పెంటమ్మ కిడ్నీ సంబంధ వ్యాధితో బాధపడుతున్నారు. ఆరోగ్యం క్షీణించడంతో జీవితంపై విరక్తి చెంది సోమవారం రాత్రి ఇంట్లో పురుగుల మందు తాగి విగత జీవులుగా పడి ఉన్నారు. గమనించిన స్థానికులు వారిని నల్లగొండ ఆస్పత్రికి తీసుకెళ్లగా అప్పటికే లింగయ్య మృతి చెందాడు. పెంటమ్మ చికిత్స పొందుతూ గురువారం మృతి చెందింది. పోస్టుమార్టం అనంతరం పెంటమ్మ మృతదేహాన్ని పోలీసులు బంధువులకు అప్పగించారు.

## గ్రామాల్లో బెల్ట్ షాపులను ఎత్తివేయాలి : ఐద్వా

రామగిరి, ఫిబ్రవరి 8 గ్రామాల్లో బెల్ట్ షాపులను ఎత్తివేయాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి, యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నాగమణి డిమాండ్ చేశారు. స్థానిక యూటీఎఫ్ కార్యా యంలో 'విచ్చలవిడి బెల్ట్ షాపులు-పెరుగుతున్న నేరాలు' అనే అంశంపై ఐద్వా ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బెల్ట్ షాపు నిర్వాహకులకు ఉపాధి అవకాశాలు లేనట్లయితే ప్రభుత్వం వారికి మరోమార్గం ద్వారా ఆదాయ వనరులు సమకూర్చాలని సూచించారు. బెల్టు షాపుల మూసి వేత కోసం జిల్లా వ్యాప్తంగా కార్యాచరణ చేపట్టి బెల్ట్ షాపుల నిషేధిత ఉద్యమాన్ని బలోపేతం చేస్తామన్నారు. ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలెబోయిన వరలక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో హెచ్ఎం అరుణ కుమారి, నాగమణి,బంటు కవిత, మట్టమ్మ, గాద పద్మ, గోవర్దన, జిల్లా కమిటీ సభ్యురాలు పూలమ్మ, శాంతమ్మ, హుస్సేన, కృష్ణవేణి, పాల్గొన్నారు.

### కొండూరులో హజ్రత్ సయ్యద్ ఉర్సు

మర్రిగూడ, ఫిబ్రవరి 8 : కొండూరులో హజ్రత్ సయ్యద్ సలీమ్ సలార్ జంగ్ బాబా ఖాద్రీ ఉర్సును గురువారం గ్రామస్తులు నిర్వహించుకున్నారు. దర్గాలో భక్తులు పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. కేవీఆర్ హెల్పింగ్ హ్యా ండ్స్ ఆధ్వర్యంలో సామాజిక కార్యకర్త భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఎండీ.ఖదీర్, రాములు గౌడ్, మల్లేశ్ పాల్గొన్నారు.


ప్రమాదంలో ధ్వంసమైన లారీలు

### మూడు లారీలు ఢీ.. స్వల్ప గాయాలతో బయటపడిన డ్రైవర్లు

పెద్దఅడిశర్లపల్లి, ఫిబ్రవరి 8 : లారీ డ్రైవర్ల అజాగ్రత్తతో మూడు లారీలు ఒకదానికి ఒకటి ఢీకొన్నాయి. ఈ సంఘటన మండలంలోని అంగడిపేట స్టేజీ వద్ద గురువారం చోటుచేసుకుంది. డ్రైవర్లు తెలిపిన వివరాల ప్రకారం.. రహదారి పక్కనే ఉన్న లారీ ఆఫీస్ నుంచి ఓ లారీ ఒకేసారి రోడ్డుపైకి రావడంతో మల్లేపల్లి నుంచి పెద్దవూర వైపు ఉల్లిగడ్డల లోడుతో వెళ్తున్న లారీ బలంగా ఢీకొట్టింది. దాంతో ఆ లారీ పక్కనే ఆగి ఉన్న మరో లారీని తగిలింది. ఘటనలో మూడు లారీలు ధ్వంసమయ్యాయి.

PUBLIC NOTICE

Be it known to all that my client Gajjala Srujana W/o. Gajjala Naveen Kumar, Aged 44 years, Occu: Agriculture, R/o. 1-1-235/3, Plot No.55, Balaji Nagar Colony, Near Vishal Mart, Mohannagar, Kothapet, K.B.Ranga Reddy, T.S-35 has entered into an agreement of sale with i.e 1) Begari Chandraiah S/o. Begari Iddaiah, Aged 65 years, Occu: Agriculture, 2) Begari Iddamma W/o. Begari Narsimha, Aged 50 years, Occu: Agriculture, 3) Begari Venkamma W/o. Begari Venkaiah, Aged 65 years, Occu: Agriculture, 4) Begari Agamma W/o. Begari Ramaiah, Aged 60 years, Occu: Agriculture, 5) Begari Muthaiah S/o. Begari Iddaiah, Aged 50 years, Occu: Agriculture, All Are R/o. Anthampeta Village, Gattuppal Mandal, Nalgonda Dist, T.S. are the absolute owners and possessors of the Agriculture lands in Sy.No. 379/AA7 Extent Ac 0.06 Gts, Sy.No. 379/AA Extent Ac 0.06 Gts, Sy.No. 379/EE 11 Extent Ac 0.05 Gts, Sy.No. 379/AA 4 Extent Ac 0.09 Gts, Sy.No. 379/E 2 Extent Ac 0.07 Gts totally Admeasuring Ac 0.33 Gts, Situated at Namapuram Village, Gattuppal Mandal, Nalgonda Dist Bounded on: North: Dasari Abbaiah Agri Land South: Rangam Thanda Road East: Gantela Krishnaiah Agri Land West: '13' Feet Road. Herein after referred as the said property written here under and the said negotiations have reached the final stage of culmination.

In view of the above, my client hereby gives a notive to the public at large and calls upon all or any person/persons who have any right, title, interest, on the said property prejudicial to the interest of other party and who have already filed any suit, claim, dispute, petition, appeal, or other like proceedings or obtained any decree, award or other orders concerning subject matter of the said property or who Intend to file any such proceedings as described above for enforcing their right in the said property to submit all their objections and claim in writing along with supportive documents proof there of, to the under signed within a period of fifteen days from the date of publication of this notice failing which my client will preserve that no adverse claim or objections concerning the said property exist or If they do exist they stand waived herein after and such event my client will proceed to complete the transaction of sale envisaged by both the parties. So please do note.

Sd/- K. GURUNATHAM
ADVOCATE
H.No.11-15-24/2/A/107, Hima Sai Poojitha Apartment, Doctor's Colony, Saroornagar, Ranga Reddy District. Hyderabad-500035, (T.S.) Mobile: 9849 105994